721) లలిత

ప॥ ఏటినేను యేటిబుద్ధి యెక్కడిమాయ। వీటిబొాయే వెర్రిగాను వివేకి గాను॥

చ॥ అరసి కర్మము సేసి అవినన్ను బొాదిగితే। దూరుదు గర్మము గొంది దూరుచు నేను।
నేరక లంపటములు నేనే కొన్ని గట్టుకొని।పేరడి బరుల నందు బెట్టరంటాను॥

చ॥ యెక్కుడు నాదోషములు యెన్నైనా వుండగాను। వొక్కరిపాపము లెంతు వూరకే నేను।
తిక్కవట్టి నాకునాకే దేవతల కెల్లా మొక్కి। వొక్కరివాడ గాకుందు వుస్సురనుకొంటాను॥

చ॥ విరతి బొందుదు గొంత వేరే సంసారము జేతు। యెరవుల దాతనే యెప్పుడు నేను।
అరిది శ్రీవేంకటేశు డంతలో నన్ను నేలగా। దొరనైతి నథముడ దొల్లే నేను॥